క్లుప్తంగా

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



మహబూబాబాద్ రూరల్: మండలంలోని అమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇస్లావత్ బిచ్యా స్మారకార్థం వారి కుమారుడు ఇస్లావత్ కోటి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్ రావు హాజరయ్యాడు. ఈ సమావేశంలో హెచ్ఎం .వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకన్న, సదానందం, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణతో ఆరోగ్యం



గూడూరు: గర్భందాల్చిన మహిళలు దంతాలు పరిశుభ్రంగా చూసుకున్నపుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని జెడ్పీటీసీ గుగులోతు సుచిత్ర, ఎంపీపీ బానోతు సుజాత అన్నారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో బుధవారం దంత వైద్యుడు భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులకు దంత సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా పేస్టు, బ్రష్‌లను అందించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, ఎంపీడీఓ రోజారాణి, మండల ప్రత్యేక అధికారి ఎర్రయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన ఆవుల సరిత కుమార్తె శివాని కొంత కాలంగా నరాల బలహీనత వ్యాధి, ఇన్‌ఫెక్షన్ కారణంగా నడవలేని పరిస్థితి దాపురించింది. ఈమేరకు ఆ కుటుంబ దీనగాథపై ఫిబ్రవరి 24న 'పేదింటి బిడ్డకు పెద్దజబ్బు' అనే కథనం 'సాక్షి' దినపత్రికలో ప్రచురిమైన విషయం తెలిసిందే. ఈమేరకు స్పందించిన పీడీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు బనిషెట్టి విజయ, వెంకటేష్ బుధవారం కుటుంబాన్ని పరామర్శించి, రూ.1500 ఆర్థిక సాయం, పండ్లను అందజేశారు.

ఇరుముడి పూజలు

కురవి: శ్రీవీరభద్రస్వామి మాలధరించిన స్వాములు బుధవారం శ్రీవీరభద్రస్వామి ఆలయంలో ఇరుముడి ధరించారు. ఆలయ పూజారి పెనుగొండ అనిల్ ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడి కట్టి పూజలు నిర్వహించారు. ఇరుముడిని ఎత్తుకుని మేళతాళాలతో గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరిన స్వాములు, ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా పోలవరం మండలం పట్టిసీమలోని వీరభద్రస్వామి దర్శనానికి బయలెల్లారు. నాగరాజు, నాగయ్య, వీరన్న, వీరన్న, మురళీ, వీరన్న, ప్రసాద్, బాలాజీ పాల్గొన్నారు.

వైద్యశిబిరం



కేసముద్రం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని మహముద్‌పట్నం గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు వెంకన్న, సురేందర్, విజయలక్ష్మీ, సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

గులాబీ శ్రేణుల్లో జోష్

- ఉత్సాహం నింపిన కేటీఆర్ సభ
- బోనాలు, కోలాటాలతో మంత్రికి ఘన స్వాగతం

తొర్రూరు: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరు పర్యటన విజయవంతం కావడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నిండుకుంది. ప్రత్యేక హెలికాప్టర్‌లో తొర్రూరుకు చేరుకున్న మంత్రి కేటీఆర్‌కు బోనాలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ల నడుమ రాష్ట్ర మంత్రి దయాకర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లాతో పాటు, పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకు తరలివచ్చారు. మంత్రి ప్రసంగాన్ని సభకు వచ్చిన వారితో పాటు వెజ్, నాన్ వెజ్ మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన స్క్రీన్‌ల ద్వారా స్థానికులు తిలకించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ చిన్న అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఏఎంసీ చైర్‌పర్సన్ పసుమర్తి శాంత, బీఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ దేవేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాములు, రామిని శ్రీనివాస్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ సోమేశ్వర్‌రావు, నాయకులు కిషోర్‌రెడ్డి, వెంకటనారాయణగౌడ్, సురేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు

జిల్లా వ్యాప్తంగా బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రంగాలలో సేవలు చేసిన మహిళలను ఘనంగా సన్మానించారు. మహబూబాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. మహిళలే మహారాణులని వారి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారిని గౌరవించాలన్నారు. మరిపెడలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలోనే మహిళకు అన్ని రంగాల్లో సముచిత స్థానం దక్కిందన్నారు. మానుకోటలో ఎస్‌టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్. స్వప్న మాట్లాడుతూ.. 1975 నుంచి యూఎన్ఓ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అప్పటి నుంచి మహిళా దినోత్సవం నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్



నెహ్రూసెంటర్: డీఎంహెచ్ఓ ఉమాగౌరిని సన్మానిస్తున్న వైద్యులు, సిబ్బంది



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న ఎస్‌టీఎఫ్ జాతీయ ఉపాధ్యక్షురాలు స్వప్న



మరిపెడ రూరల్: తండధర్మారంలో పారిశుద్ధ్య మహిళలను సన్మానిస్తున్న ఎంపీపీ అరుణ



నర్సింహులపేట: వృద్ధురాలిని సన్మానిస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు



మహబూబాబాద్: కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు రామచంద్రమ్మ



మహబూబాబాద్: మహిళా అధికారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు



మరిపెడ: మహిళా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



కేసముద్రం: మహిళలను సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు



బయ్యారం: ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



మహబూబాబాద్ రూరల్: మాధవాపురం హైస్కూల్లో సన్మానించిన హెచ్ఎం బద్రినారాయణ



దంతాలపల్లి: ఉద్యోగులను సన్మానిస్తున్న మెపా సంఘం నాయకులు



గార్ల: మాట్లాడుతున్న రాష్ట్ర సమతా విభాగం కన్వీనర్ సుమలత



కురవి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి



కురవి: మహిళను సన్మానిస్తున్న విజయసారథి



కేసముద్రం: అమీనాపురంలో మొక్క నాటుతున్న మహిళలు, పక్కన ఎమ్మెల్యే శంకర్‌నాయక్



నెల్లికుదురు: శ్రీరామగిరిలో మహిళా ప్రజాప్రతినిధులకు సన్మానం



నెహ్రూసెంటర్: సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది సునీతాదేవి



దోర్నకల్: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



గూడూరు: మహిళా దినోత్సవ ర్యాలీలో ఎంపీపీ సుజాత, తదితరులు



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాధ



చిన్నగూడూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ



గంగారం: మహిళను సన్మానిస్తున్న ఎంపీపీ సరోజన

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

గూడూరు: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి బీజేపీ ప్రభుత్వం మాట నిలుపుకోవాలని ఎంఎస్పీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద కుమార్‌మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ బుధవారం రాత్రి ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల సంగ్రామ పాదయాత్రను గూడూరు నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మందకుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకై చేపట్టిన పాదయాత్ర మార్చి 15వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను దిగ్బంధం చేస్తుందన్నారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రోజు గూడూరు మండల కేంద్రం నుంచి కేసముద్రం మండలం వైపు సాగుతుందని తెలిపారు.



గూడూరులో పాదయాత్ర ప్రారంభించిన మంద కుమార్

హామీల అమలుకు ప్రజాపోరు యాత్ర



మాట్లాడుతున్న విజయసారథి

మరిపెడ: కేంద్ర ప్రభుత్వ హామీల అమలు కోసం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర చేయనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. మరిపెడలో బుధవారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన రాష్ట్ర విభజన హామీల అములు కోసం ఈనెల 25నుంచి ఏప్రిల్ 5వరకు ప్రజాపోరు యాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈయాత్రకు ప్రజలు జయప్రదం చేయాలని ఆయన కోరారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీలను ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వం దివాలకోరుతనానికి నిదర్శనమన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లూ సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోగుల శ్రీనివాస్‌గౌడ్, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ రషీద్, సీపీఐ మరిపెడ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకయ్య పాల్గొన్నారు.

'స్వరాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు'

బయ్యారం: వందలాదిమంది ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వరాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షురాలు బాణోత్ సుజాతమంగీలాల్ అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను నిరసిస్తూ బుధవారం మండలంలోని గంధంపల్లిలో పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించిన అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఇంటి నుంచి వెళ్లిన మహిళలు తిరిగి ఇంటికి వచ్చే వరకు కుటుంబ సభ్యులు భయం భయంగా ఉండాల్సిన స్థితి వచ్చిందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ టీపీని ఆదరించి కేసీఆర్‌ను గద్దె దించాలన్నారు. అన్నపూర్ణ, దశరథం, అఖిల్‌యాదవ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సుజాతమంగీలాల్, తదితరులు

భక్తి శ్రద్ధలతో వసంతోత్సవం



పూజలు చేస్తున్న మహిళలు

గూడూరు: మండల కేంద్రంలో కాకతీయుల కాలంలో నిర్మితమైన సనాతన శివాలయంలో బుధవారం వసంతోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి బానూప్రకాశ్‌శాస్త్రి వేదమంత్రోచ్ఛరణముల నడుమ మహిళలు ఏకశిలపై కొలువున్న పార్వతీదేవికి ఒడి బియ్యం పోశారు. పిల్లాపాపలతో చల్లంగా చూడమని వేడుకున్నారు. అదే విధంగా ప్రతీ మహాశివరాత్రి పర్వదినం అనంతరం వచ్చే హోలీ వేడుకల రోజు శివాలయంలో 16 వ రోజు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఒడి బియ్యంతో తయారు చేసిన ప్రసాదాన్ని భక్తులకు అందించారు.

నాయకుల ముందస్తు అరెస్ట్

గార్ల: రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ బుధవారం తొర్రూరు పర్యటన సందర్భంగా బుధవారం గార్ల మండలానికి చెందిన అఖిలపక్షం నాయకులను ముందస్తు అరెస్ట్ చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. కుసిని బాబూరావు, సక్రు, శ్రీనివాసరావు, మహేష్‌కుమార్, రామారావు, కృష్ణగౌడ్, అప్పిరెడ్డి, లోకేష్, వెంకన్న, తదితరులు ఉన్నారు.

పెద్దవంగర: మండలంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ముద్దసాని సురేష్, బీఎస్పీ మండల కన్వీనర్ రాంపాక కిరణ్, నాయకులు తలారి సోమయ్య, బానోతు సీతారామ్ నాయక్, తదితరులను ముందస్తు అరెస్ట్ చేశారు.

కురవి: తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు దేవేందర్, ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబాసు, కురవి మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు కొలిపాక వీరేందర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళీలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

మహబూబాబాద్ రూరల్: మానుకోటలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఒద్దిరాజు రామచంద్ర రావు, పార్టీ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ సింగారపు సతీష్, అసెంబ్లీ కన్వీనర్ మోసంగి మురళీ, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్, పట్టణ ఉపాధ్యక్షుడు మల్లం యశ్వంత్, తదితరులను అరెస్ట్ చేశారు.

కేసముద్రం: మండలంలోని పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పాదిల నర్సింహారెడ్డి, నారాయణపురం ఎంపీటీసీ దారావత్ రవి, పోడు రైతులను ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

నెల్లికుదురు: నెల్లికుదురులో కాంగ్రెస్ పార్టీ నుంచి 8మంది, బీజేపీ నుంచి 4గురు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

చిన్నగూడూరు: కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఆదాం, బిక్కునాయక్, విద్యార్థి సంఘాల నాయకుడు చిత్తారి సోమన్న, బీజేపీ నాయకులు యాకన్న, మధు, రవికుమార్ తదితరులను అరెస్ట్ చేశారు.



మహబూబాబాద్ రూరల్: అరెస్టయిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రావు



గార్ల పీఎస్‌లో ముందస్తు అరెస్ట్ చేసిన వారిని చూపిస్తున్న ఎస్సై బానోత్ వెంకన్న



కేసముద్రం: అరెస్టయిన నాయకులు

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కేసముద్రం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏప్రిల్ 2,3వ తేదీలతో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర 2వ మహసభల వాల్‌పోస్టర్లను బుధవారం సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జిలకర బాబు, శివారపు శ్రీధర్, మిట్టగడుపుల వెంకన్న, అనిల్, వెంకన్న, యాకుబ్‌పాషా, సంజీవ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

పెద్దవంగర: తొర్రూరు డివిజన్ కేంద్రంలో చేపట్టిన రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖమంత్రి కేటీఆర్ సభకు మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం భారీగా తరలివెల్లారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం కావడంతో ఎంపీపీ ఈదురు రజేశ్వరి ఆధ్వర్యంలో మహిళలు భారీగా వెళ్లారు. మండల అధ్యక్షుడు ఐలయ్య జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, ముజీబ్, కాసాని హరీష్, బోనగిరి లింగమూర్తి, రహమాన్, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

నిందితుడు రాము అరెస్ట్

గార్ల: పాకాల ఏటిలో చేపల వేటకు వెళ్లి సిరిమర్తి శ్రీను మృతికి కారకుడైన నిందితుడు సిరిమర్తి రామును బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గార్లబయ్యారం సీఐ బాలాజీ వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల మండలం రాంపురం గ్రామానికి చెందిన సిరిమర్తి శ్రీను, సిరిమర్తి రాము ఇద్దరు కలిసి గ్రామ సమీపంలోని పాకాల ఏటిలో కరెంట్‌తో చేపలు పట్టేందుకు ఫిబ్రవరి 28న వెళ్లారు. కరెంట్ వైరు కర్రకు కట్టి చేపలు పడుతుండగా ఒక పెద్ద చేప నీటిపై కొట్టుకుండటంతో, శ్రీను చేపను పట్టుకునేందుకు నీళ్లలో దిగగా, చేతిలో ఉన్న కరెంట్ తగిలించిన కర్ర జారి నీళ్లలో పడిపోయింది. నీళ్లలో విద్యుత్ ప్రసరణ కావడంతో శ్రీను విద్యుదాఘాతంకు గురై మృతిచెందాడు. విషయం తెలిస్తే తనను కొడతారని భయంతో శ్రీనుతో వెళ్లిన రాము గుట్టుచప్పుడు కాకుండా, నీళ్లలో ఉన్న శ్రీను మృతదేహాన్ని ఒడ్డుకు ఎత్తుకొచ్చి పడుకోబెట్టి అక్కడి నుంచి పరారయ్యాడు. తన తండ్రి మృతిపై అనుమానం ఉందని ఫిబ్రవరి 28న కుమారుడు రాజేష్ గార్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రామును విచారించగా పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించాడు. ఈమేరకు సీఐ రామును అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు.

ఎంపీ కవిత పరామర్శ

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని చీన్యాతండా జీపీకి చెందిన చీన్యానాయక్ అనే వృద్ధుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు బుధవారం మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, యుగేందర్, అసిఫ్‌అలీ, రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి రథోత్సవ యాత్ర

నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి సహిత పద్మావతి, అలువేలు మంగమ్మ కల్యాణ వేడుకలు మంగళవారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. కల్యాణం అనంతరం మండల కేంద్రంలో బుధవారం రాత్రి వేంకటేశ్వరస్వామి, పద్మావతి, అలువేలు మంగమ్మ విగ్రహాలతో రథోత్సవ యాత్ర నిర్వహించారు. పుర వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్‌రెడ్డి, చైర్మన్ బొల్లం రమేష్, నాగన్న, వెంకన్న, జగదీశ్వర్, వెంకటేశ్వర్లు, సందీప్, యాదగిరి, శేకర్ పాల్గొన్నారు.



రథం లాగుతున్న గ్రామస్తులు